క్లుప్తంగా

ప్రతి విద్యార్థీ చదువులో రాణించాలి



పాతూరు పాఠశాలలో చిన్నారులకు అభ్యసన సామగ్రి అందించిన మండే సుధాకర్, నిర్మలకుమారి

భీమడోలు: ప్రతి విద్యార్థి పట్టుదల, ఏకాగ్రతతో కష్టపడి చదువులో రాణించి తమ బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని వక్తలు అన్నారు. సూరప్పగూడెం పంచాయతీ శివారు పాతూరు ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఐదో తరగతి పూర్తి చేసి ఆరో తరగతిలో చేరే విద్యార్థులకు కింది తరగతుల విద్యార్థులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. దీనితో పాఠశాలలో సందడి వాతావరణం నెలకొంది. చిన్నారుల నృత్య ప్రదర్శలను ఆకట్టుకున్నాయి.విద్యార్థులతో కేక్ కట్ చేయించారు. సభకు హెచ్ఎం పి.నిర్మల కుమారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మండే సుధాకర్ మాట్లాడుతూ వేసవి సెలవులను వృథా చేసుకోకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు తదితర అభ్యసనా సామగ్రిని బహూకరించారు. అనంతరం గ్రూఫ్ ఫొటోలు దిగారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఎండీఎం సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు



చలివేంద్రాన్ని ప్రారంభించిన ఆదర్శ రైతు వీరమాచినేని శివాజీ

దెందులూరు: దెందులూరు దాత, ఆదర్శ రైతు వీరమాచినేని శివాజీ సోమవారం వీరమాచినేని పుష్ప కల్యాణ మండపంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కొన్నేళ్లుగా కల్యాణ మండపంలో వేసవిలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. పాదచారులు, స్థానికులతో పాటు రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయం పక్కనే ఉండటంతో అన్ని విభాగాల ఎన్నికల సిబ్బందికి చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని దెందులూరు తహసీల్దార్ జితేంద్ర, పెదవేగి సీఐ శ్రీనివాసరావు దాత శివాజీని అభినందించారు. బీఎల్ఓలు శ్రీనివాసరావు, అనిరుధ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

పెదవేగి : పెదపాడు సబ్ స్టేషన్ పరిధిలోని 11కేవీ రాల్లపల్లివారిపాలెం ఫీడర్ న్యూ లైన్ల నిర్మాణం, లైన్ల మరమ్మతుల నిమిత్తం, ఈ నెల 22, 23, 24 తేదీల్లో ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ నిలుపుదల చేస్తామని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జేపీబీ నటరాజన్ తెలిపారు. 11కేవీ రాల్లపల్లివారిపాలెం ఫీడర్ పరిధిలో ఖజీగూడెం, గుడిపాడు, సత్యవోలు, రాల్లపల్లివారిపాలెం పరిసర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తామని తెలిపారు.

నేడు ఎన్నికల ప్రచారం

దెందులూరు: మండలంలో మంగళవారం ఉదయం సానిగూడెం, సాయంత్రం జోగన్నపాలెం గ్రామాల్లో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని పార్టీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం సోమవారం తెలిపారు. పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు, గ్రామస్తులు పాల్గొనాలని కోరారు.

వైభవంగా నగరేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్థానిక అగ్రహారం శ్రీ గంగ, వింధ్యవాసినీ సమేత శ్రీ నగరేశ్వర స్వామి ఆలయంలో సోమవారం స్వామి వారి కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారికి విశేష పూజలు, హోమం, బలిహరణ పూజలు నిర్వహించారు. సాయంత్రం హోమం బలిహరణ పూజలు చేశారు. స్వామి, అమ్మవార్లకు ఎదురుకోలు సన్నాహం నిర్వహించారు. స్వామి వారికి, అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ చేశారు. రాత్రి 8 గంటలకు స్వామి వారి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. అనంతరం నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి గుబ్బల రామ పెద్దింట్లరావు కార్యక్రమాలు పర్యవేక్షించారు.

ఓటు హక్కుపై కళాజాత బృందం ప్రదర్శన

ఏలూరు రూరల్ : గ్రామీణ ప్రజల్లో ఓటు హక్కు వినియోగంపై కళాజాతా ద్వారా అవగాహన కల్పిస్తున్నారు. సోమవారం ఏలూరు రూరల్ మండలం మల్కాపురం, చాటపర్రు, కోటేశ్వరదుర్గాపురం, గుడివాకలంక గ్రామాల్లో కళాజాతా బృందం సభ్యులు అవగాహన కల్పించారు. ఉదయం 7 నుంచి 9 గంటల వరకు ఆయా గ్రామాల్లో పని ప్రాంతాల్లో కూలీలకు ఓటు హక్కు వినియోగించుకోవడం వల్ల ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసుకోవచ్చని వివరించారు. వృద్ధులు, యువతీ, యువకులు తప్పనిసరిగా ఓటు ఉపయోగించుకుని ప్రజాస్వామ్యాన్ని పటిష్టపరుచుకోవాలన్నారు.

‘పది’ ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులు



గోపి వెంకటరవితేజ (578)



వి.జస్వంత్ వివేక్ (573)



ప్రీతివర్థిని (569)



వెజ్జు జాహ్నవి దేవి అనుష్క(591)



ఉప్పు గాయత్రి హర్ష (586)



కామన అలేఖ్య (584)



రామిశెట్టి నాగమాణిక్యం (563)



వెనిగళ్ల నాగవెంకట దుర్గ (560)



మరీదు పార్థివ్ (558)



ఎస్‌కే తనూష (558)



పి.అఖిల (582)



నజ్జారి మేఘన (584)

ఉంగుటూరు: ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు ఈ ఏడాది పదవ తరగతి ఫలితాల్లో విజయ దుందుభిమోగించారు. సోమవారం ప్రకటించిన ఫలితాల్లో బాలికలు పై చేయిగా నిలిచారు. మండలంలో 613 మందికి 413 మంది ఉత్తీర్ణులై పదవ తరగతిలో 67.37 శాతం ఫలితాలు సాధించారు. కైకరం హైస్కూలు విద్యార్థిని శానం నందినీ ప్రియ 587 మార్కులు సాధించి మండలంలో ప్రథమస్థానంలో నిలిచింది. నారాయణపురం హైస్కూలు విద్యార్థి గోపి వెంకటరవితేజ 578 మార్కులతో మండలంలో ద్వితీయస్థానంలో నిలిచాడు. గొల్లగూడెం హైస్కూల్ విద్యార్థులు 69 మందికి 50 శాతం ఉత్తీర్ణులై 72.46శాతం ఫలితాలను సాధించారు. ఉంగుటూరు జిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థులు 101 మందికి 45 మంది ఉత్తీర్ణులై, 44.56 శాతం, బాదంపూడి హైస్కూల్ విద్యార్థులు 51 మందికి 33 మంది ఉత్తీర్ణులై 64.71శాతం ఫలితాలు సాధించారు. బొమ్మిడి హైస్కూలు విద్యార్థులు 58 మందికి 44 మంది పాసై 75.86శాతం. కాగుపాడు హైస్కూల్లో 38 మందికి 23 పాసై 60.53 శాతం, నారాయణపురం హైస్కూలు విద్యార్థులు 114 మందికి 100 మంది ఉత్తీర్ణత సాధించి 87.72శాతం ఫలితాలు సాధించారు. చేబ్రోలు బాలికల హైస్కూల్లో 9మందికి 8 మంది పాసవడంతో 88.89 శాతం ఉత్తీర్ణత సాధించారు. కైకరం హైస్కూల్ విద్యార్థులు 118 మందికి 66మంది ఉత్తీర్ణులై 55.93 శాతం ఫలితాలు సాధించారు. రాచూరు హైస్కూల్లో 28 మందికి 24 మంది ఉత్తీర్ణులై 85.71 శాతం ఫలితాలు సాధించారు. నీలాద్రిపురం హైస్కూలు విద్యార్థులు 27 మందికి 20 మంది పాసై 24.07శాతం ఫలితాలు సాధించారు.

పదో తరగతిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

భీమడోలు: టెన్త్ పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో పూళ్ల ఉన్నత పాఠశాల విద్యార్థిని పులి లక్ష్మీగాయత్రి 585 మార్కులు సాధించి మండలస్థాయిలో ప్రథమురాలుగా నిలిచింది. అదే పాఠశాలకు చెందిన జి.రాజేశ్వరి 580 మార్కులు పొంది ద్వితీయ స్థానంలో నిలిచింది. గుండుగొలను జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన వి.జస్వంత్ వివేక్ 573 మార్కులు పొంది తృతీయ స్థానం సొంతం చేసుకున్నాడు. పూళ్లకు చెందిన కేఎల్ ఐశ్వర్య 570, పోలసానిపల్లి గురుకుల పాఠశాలకు చెందిన డి.సిరి 567, భీమడోలు జెడ్పీ హైస్కూలు విద్యార్థిని ఎస్‌కే షాబీహ 557, పి.రజిత 554, ఏ.నవ్యశ్రీ 550, ఆగడాలలంక జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన సైదు ప్రహర్ష 547 మార్కులు సాధించారు. భీమడోలు మండలం 72 శాతం ఉత్తీర్ణత సాధించిందని భీమడోలు ఎంఈవో 1, 2 ఈదుపల్లి శ్రీనివాసరావు, అయినపర్తి భాస్కర్‌కుమార్ తెలిపారు. భీమడోలు జెడ్పీ ఉన్నత పాఠశాలలో 163 విద్యార్థులకు 110 మంది పాసై 67,4శాతం ఉత్తీర్ణత సాధించారని హెచ్ఎం బి.శ్రీనివాసరావు తెలిపారు. గుండుగొలను ఉన్నత పాఠశాలలో 161 మందికి 110 మంది పాసై 68 శాతం, పూళ్ల ఉన్నత పాఠశాలలో 134 మందికి 92 మంది ఉత్తీర్ణత సాధించగా 68 శాతం, ఎంఎంపురం ఉన్నత పాఠశాలలో 26 మందికి 12 పాసై 46 శాతం, కుర్మెళ్లగూడెం ఉన్నత పాఠశాలలో 8 మందికి ఆరుగురు పాసై 75 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ఆగడాలలంక ఓరియంటల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 33 మందికి 30 మంది పాసై 91శాతం, పోలసానిపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 87 మందికి 76 మంది పాసై 87శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఈవోలు పేర్కొన్నారు.

లక్ష్మీ గాయత్రికి అభినందనలు

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న బాలబాలికలు పదో తరగతి పరీక్షల్లో ప్రైవేటు దీటుగా మార్కులు సాధించి సత్తా చాటారు. పూళ్ల ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన పులి లక్ష్మీ గాయత్రి 585 మార్కులు సాధించి మండలస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచింది. ఆ విద్యార్థిని పలువురు అభినందించారు. గుండుగొలనుకు చెందిన ఏ.ప్రీతివర్థినికి 569, కీర్తనదేవికి 568 మార్కులను సాధించారు.

టెన్త్ ఫలితాల్లో మానస విజయదుందుభి

భీమడోలు: భీమడోలు మానస ఇంగ్లీషు మీడియం పాఠశాల సోమవారం ప్రకటించిన పదో తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో విజయదుందుభిని మోగించింది. మండల స్థాయిలో జాహ్నవి వెజ్జు దేవి అనుష్క 600 మార్కులకు 591 మార్కులు సాధించి ప్రథమురాలిగా నిలిచింది. టెన్త్ పరీక్షలకు 124 మంది హాజరవగా 99.19శాతం ఉత్తీర్ణతను సాధించినట్లు ప్రిన్సిపల్ యలమర్తి రవీంద్రకుమార్ తెలిపారు. ఉప్పు గాయత్రి హర్ష (586) ద్వితీయ స్థానం, కామన అలేఖ్య(584), తృతీయ స్థానాన్ని సొంతం చేసుకున్నారు.124 మందిలో 8 మందికి 580 మార్కులకు పైగా, 21 మందిరి 570 మార్కులకు పైగా, 39 మంది 550 మార్కులకు పైగా, 69మంది 500 మార్కులు పైగా పొంది మండల స్థాయిలో తిరుగులేని విజయకేతనం ఎగురవేశారని అన్నారు. వెజ్జు దేవి అనుష్క మండల టాపర్‌గా నిలిచింది. పి.నాగసాయి మహేష్ (583), ఉప్పలపాటి జాహ్నవి (583) మార్కులు, పి.లక్ష్మీసురేఖ (582), కె.మోహిత(582) మార్కులు, కె.లీలా భాగ్యశ్రీ (581) మార్కులు సాధించారని ఆయన తెలిపారు. టీచర్ల కృషి, విద్యార్థుల నిరంతర శ్రమ ఫలితంగానే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని ఆయన తెలిపారు. గుండుగొలనులోని శ్రీవిద్యాలయ స్కూలు 54 మందిలో 53 మంది పాసై 98శాతం ఉత్తీర్ణత సాధించారు. గ్రామంలోని కె.కావ్య 589 మార్కులతో మండల స్థాయిలో ద్వితీయ స్థానాన్ని పొందిందని ప్రిన్సిపల్ గేదెల సురేష్ తెలిపారు. భీమడోలులోని ఫాలేటి స్కూలుకు చెందిన 41 మందికి 39 మంది పాసై 97శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ శ్యామ్ తెలిపారు.

దెందులూరు: మండలంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పదోతరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ చూపారని ఎంఈవో ఏవీఎస్‌వీ ప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 10వ తరగతి ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు టాప్ స్కోర్ సాధించడం సంతోషంగా ఉందన్నారు. మండల టాపర్‌గా దెందులూరు హైస్కూల్ విద్యార్థిని రామిశెట్టి నాగమాణిక్యం, రెండవ స్థానంలో వేగవరం బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హైస్కూల్ విద్యార్థిని వెనిగళ్ల నాగవెంకట దుర్గ, మూడో స్థానంలో దెందులూరు హైస్కూల్ విద్యార్థులు మరీదు పార్థివ్, ఎస్‌కే తనూష సాధించారన్నారు. మండలంలో 9 ఉన్నత పాఠశాలల్లో 647 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 443 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. 302 బాలురు, 345 బాలికలు హాజరుకాగా బాలురు 172 మంది ఉత్తీర్ణులై 57 శాతం ఫలితాలు సాధించారన్నారు. బాలికలు 275 మంది ఉత్తీర్ణులు కాగా 85.1 శాతం సాధించారన్నారు. సప్లిమెంటరీ విద్యార్థులు 356 మంది పరీక్షలకు హాజరుకాగా 87 మంది ఉత్తీర్ణత సాధించి 24 శాతం ఫలితాలు లభించాయన్నారు. మండల టాపర్లను ఎంఈఓ-2 కే. అన్నమ్మ, పోతునూరు హెచ్ఎం వలీ, కొవ్వలి హెచ్ఎం శర్మ, దెందులూరు హెచ్ఎం రామశర్మ అభినందించారు.

పోతునూరు విద్యార్థుల ప్రతిభ: పోతునూరు ఉన్నత పాఠశాలలో ఆరుగురు 500 మార్కులకు పైగా సాధించారు. 8 మంది 450కుపైగా మార్కులు సాధించారు. ఏడుగురు 400 మార్కులకు పైగా సాధించి గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నడూ రాని విధంగా మార్కులు సాధించడంపై హెచ్ఎం వలీ, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

పెదవేగి : పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఫలితాల్లో పెదపాడు మండలంలోని 11 ప్రభుత్వ పాఠశాల నుంచి 591 మంది విద్యార్థులు హాజరు కాగా 429 మంది ఉత్తీర్ణత సాధించి 73 శాతం సాధించారు. ప్రైవేటు పాఠశాలలో మండలంలో 8 పాఠశాలలు 369 నుంచి ఉత్తీర్ణతతో 95శాతం పాస్ పర్సంటేజ్ సాధించారు. మొత్తం ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల కలిపి 798 మంది ఉత్తీర్ణతతో 82 శాతం సాధించగా, అప్పనవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 582 మార్కులతో, పి అఖిల మండల ప్రథమ స్థానం, 548 మార్కులతో కే మహాలక్ష్మి ద్వితీయ స్థానాన్ని సాధించినట్లు ఎంఈవో సబ్బితి నరసింహమూర్తి తెలిపారు. కూచింపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని దాసరి ధర్మరాజు 574 మార్కులు సాధించాడని ఎంఈవో తెలిపారు.

గణపవరంలో 67 శాతం ఉత్తీర్ణత

గణపవరం: పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో గణపవరం మండలం 64శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో పి.శేషు సోమవారం తెలిపారు. మండలంలోని మొత్తం 7 జెడ్పీ ఉన్నత పాఠశాలల నుంచి 522 మంది విద్యార్థులు పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరుకాగా వీరిలో 350 మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. గణపవరం బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని నజ్జారి మేఘన 584 మార్కులతో మండలంలో ప్రథమస్థానం సాధించినట్లు తెలిపారు. మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన ఏడుగురు విద్యార్థులు 500 పైబడి మార్కులు సాధించారన్నారు. గణపవరం బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన మోహియుద్దీన్ 578, పాలూరి నాని 509, కంది నవీన్‌కుమార్ 508 మార్కులు సాధించినట్లు తెలిపారు. కాశిపాడు ఉన్నత పాఠశాలకు చెందిన కొండపల్లి బాలప్రసన్న 519, యర్రంశెట్టి పద్మావతి 516, మాంద్రు సుష్మ 501 మార్కులు సాధించారని తెలిపారు.

బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధకుడు సీఎం జగన్



పిప్పరలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసిన చినబాబు, పార్టీ నేతలు

గణపవరం: అంబేడ్కర్ కలలుగన్న సమ సమాజ స్థాపనకు నిరంతరం పాటుపడుతూ ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తున్న వైఎస్ జగన్‌ను మరోసారి అధికారంలోకి తీసుకురావాల్సిన ఆవశ్యకత ఉందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు సోదరుడు, గణపవరం మండల వైఎస్సార్‌సీపీ బాధ్యుడు పుప్పాల చినబాబు అన్నారు. గణపవరం మండలం పిప్పరలో వాసుబాబుకు మద్దతుగా సోమవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ప్రచారాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే వాసుబాబును మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈసందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, గ్రామంలో చేసిన అభివృద్ధి పనులు వివరించారు. సర్పంచ్ కాకర బేబి, గణపవరం ఎంపీపీ అర్ధవరం రాము, జెడ్పీటీసీ సభ్యురాలు దేవారపు సోమలక్ష్మి, పార్టీ మండల కన్వీనర్ దండు రాము, వైస్ఎంపీపీ నీతిపూడి వీరమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు వీరవల్లి దానమ్మ, నాయకులు ముత్యాల శ్రీను, ఐవీ రాజు, ఇందుకూరి ప్రకాష్‌రాజు, మంతెన ప్రసాదరాజు, గరగ రవి, బి.సత్యనారాయణ, సంపద శ్రీను, కొరపాటి నరేష్, బంతా అశోక్, నందివాడ కొండలరావు, స్థానిక యువకులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో సమస్యల పరిష్కారం



ఎంపీ కోటగిరి శ్రీధర్‌ను కలిసిన లక్కవరం సొసైటీ అధ్యక్షుడు దల్లి నాగేశ్వరరావు

దెందులూరు: వ్యవసాయ శాఖ జిల్లా, డివిజన్, మండలాల అధికారులు నిరంతరం రైతుభరోసా కేంద్రాలపై పర్యవేక్షణ ఉండాలని, ధాన్యం కొనుగోళ్లలో ఏ ఒక్క రైతుకు సమస్య రాకుండా చూసుకోవాలని ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ సూచించారు. మంగళవారం లక్కవరం కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు దల్లి నాగేశ్వరరావు, రైతులు ఎంపీ శ్రీధర్‌ను ఆయన కార్యాలయంలో కలిశారు. ధాన్యం కొనుగోళ్లలో సమస్యలను ఎంపీకి వివరించారు. వెంటనే వ్యవసాయ శాఖ జేడీతో మాట్లాడి వాటిని పరిష్కరించారు.

పేదలకు మేలు చేయడమే సీఎం జగనన్న లక్ష్యం

- రానున్నది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే
- ఎమ్మెల్యేలు అబ్బయ్యచౌదరి, వాసుబాబు
- గ్రామాల్లో విస్తృత ప్రచారం



మాదేపల్లిలో ప్రజలకు అభివాదం చేస్తున్న అబ్బయ్యచౌదరి



ఆర్జావారిగూడెంలో కరపత్రాలను అందించి ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

ఏలూరు రూరల్: పేదలకు మేలు చేయడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని దెందులూరు నియోజకవర్గం వైఎస్సార్ సీపీ అభ్యర్థి కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. సోమవారం ఏలూరు రూరల్ మండలం చాటపర్రు, జాలిపూడి, కాట్లంపూడి, మాదేపల్లిలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చాటపర్రులో మాట్లాడుతూ ఐదేళ్ల పాటు సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల మనసుల్లో సుస్థిర స్థానం పొందారని అన్నారు. నేడు దేశ వ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్‌లో అమలైన సంక్షేమ పథకాలపై చర్చ జరుగుతోందన్నారు. ఈ ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్ సీపీ మళ్లీ విజయ దుందుభి మోగిస్తుందన్నారు. అబ్బయ్యచౌదరికి గ్రామాల్లోని ప్రజలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఏలూరు రూరల్ ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు, సీనియర్ నాయకుడు పీవీరావు, వడ్డి కార్పొరేషన్ చైర్మన్ ముంగర సంజీవ్‌కుమార్, డైరక్టర్ మండల కొండలరావు, వైసీపీ మండలధ్యక్షుడు తేరా ఆనంద్, జాలిపూడి సొసైటీ చైర్మన్ బొల్లిముంత రాము, మాజీ ఎంపీపీ జయమంగళ రామారావు, సర్పంచ్‌లు గుడిపూడి రఘు, కొరపాటి శ్రీరామ్ ప్రభుదేవ్, వేజెళ్ల గోపాలకృష్ణంరాజు, నరహరిశెట్టి రాధాకృష్ణ, వర్రీ నారాయణ, గండి బాలు, కోడిచుక్కల నాగేశు, గుత్తా వెంకటేశ్వరరావు, బలే బలరామయ్య, రుక్మునంద్ పాల్గొన్నారు.

చంద్రబాబుకు గుణపాఠం తప్పదు

భీమడోలు: అబద్దపు హామీలతో గద్దె నెక్కేందుకు వచ్చే చంద్రబాబు కూటమికి ప్రజలు ఎన్నికల్లో దిమ్మతిరిగే గుణపాఠం చెప్పడం ఖాయమని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. మేము సిద్ధం, మా బూత్ సిద్ధం, మా ఊరికి వాసన్న కార్యక్రమంలో భాగంగా భీమడోలు పంచాయతీ శివారు ఆర్జావారిగూడెంలో సోమవారం ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. తొలుత మహిళలు హారతులు పట్టి నీరాజనాలు పలికారు. వైఎస్సార్ సీపీ శ్రేణులు రెట్టింపు ఉత్సాహంతో గ్రామంలో ఎన్నికల ప్రచారం చేశారు. ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు గడప గడపకూ వెళ్లి మహిళలు, అవ్వాతాతలతో పాటు ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని ఎన్నికల కరపత్రాలను అందించారు. మే నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు బటన్లు నొక్కి తమ సంపూర్ణ మద్దతు ఇచ్చి మరోసారి ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని ఇవ్వాలని వారిని ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ పాము సునీతామాన్‌సింగ్, ఎంపీపీ కనమాల రామయ్య, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, ఎఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమజూనియర్, రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, రాష్ట్ర జాయింట్ కార్యదర్శి వగ్వాల అచ్యుతరామారావు, మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్; ఆర్‌బీకేల చైర్మన్ పసుపులేటి సత్యనారాయణ, సీహెచ్‌సీ చైర్మన్ చింతా రాము, నియోజకవర్గ లీగల్ సెల్ కన్వీనర్ ఆల్తి శ్రీను, రాష్ట్ర డైరెక్టర్ మరడాని హిమబిందు భవానీ రావు, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, మండల యూత్ కన్వీనర్ మద్దుల రాజా, ఎంపీటీసీలు ఆల్తి గోపి, అంబటి దేవీ ప్రసాద్, పొల్నాటి శ్రీను, గంటా శ్రీను, సయ్యద్ ఆజామ్, దాసరి విజయభాను, కుర్మెళ్లగూడెం, అంబర్‌పేట. ఆగడాలలంక, దుద్దేపూడి సర్పంచులు గుడివాడ నాగగౌతమి సీతారామాంజనేయులు, ఏపూరి భానుదీపిక రాంబాబు, భలే రాంబాబు, నీలం శ్రీను, మండల మహిళా అధ్యక్షురాలు పత్తివాడ ప్రసన్న, గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దాల అప్పారావు, రామిశెట్టి శ్రీను,కొడవలి రవికుమార్, సుతాపల్లి ప్రసాద్, చింతా చందు, కేతా సాయి, కొత్తపల్లి చంద్రమౌళి, బురకాయల కిరణ్‌కుమార్, భలే స్వామి, చిన్నం ప్రసాద్, చిగురుపాటి ఎంజిల్, గోగులమూడి ప్రసాద్ పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు ప్రజలంతా అండగా నిలవాలి



వీరంపాలెంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీ చైర్మన్, ఎంపీపీ తదితరులు

నిడమర్రు: నిడమర్రు గ్రామం పరిధిలో ఐదేళ్లలో 7,663 మంది సంక్షేమ పథకాల లబ్ధిదారులకు రూ.23.33 కోట్లు నేరుగా వారి ఖాతాల్లోకి జగనన్న ప్రభుత్వం జమ చేసిందని ఎమ్మెల్యే సోదరుడు, మండల వైఎస్సార్‌సీపీ బాధ్యుడు పుప్పాల కన్నబాబు అన్నారు. సోమవారం నిడమర్రులో కన్నబాబు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ భవనం శిథిలావస్థకు చేరడంతో దాని స్థానంలో నేడు ఆధునిక సౌకర్యాలతో కూడిన సచివాలయ భవనాలు నిర్మించారని తెలిపారు. ఇళ్ల స్థలాలకు భూసేకరణ నిమిత్తం రూ.1.23 కోట్ల నిధులు ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఇలా పరోక్ష లబ్ధిగా రూ.7.2 కోట్లు ఈ ఐదేళ్లలో ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి, లబ్ధిదారులకు అందుతున్న సంక్షేమాన్ని గుర్తించి ప్రజలంతా వైఎస్సార్ సీపీకి అండగా నిలిచి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, సర్పంచ్ పాట్నూరి ఉమామహేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు గుడిసే జాన్‌బాబు, ఆర్‌బీకే మండల చైర్మన్ పోలిశెట్టి రమేష్, ఎంపీటీసీ దూసనపూడి సత్యనారాయణ, ఉపసర్పంచ్ పోలిశెట్టి మురళి, పేరిచర్ల రాంబాబు, చలంశెట్టి బాబులు, నడిమింటి వెంకటేష్, వేగిరెడ్డి దొరబాబు, సేనాపతి శ్రీను, మండా పోలయ్య, కన్నాజి బాలాజీ, పెద్దిరెడ్డి సత్యనారాయణ, అంబటి సంజీవరావు, పతివాడ శ్రీను, కన్నాజి రామకృష్ణ, పెదపాటి రమేష్, జలేం కృష్ణ, దూసనపూడి కృష్ణ, పిండి శ్రీను తదితరులున్నారు.

వీరంపాలెంలో గడపగడపకు జెడ్పీ చైర్మన్

పెదవేగి : వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం హోరెత్తిస్తున్న నేపథ్యంలో అశేష ప్రజానీకం కోలాహలంగా పాల్గొంటున్నారు. సోమవారం సాయంత్రం పెదవేగి మండలం లక్ష్మీపురం పంచాయతీ వీరంపాలెంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం చేసిన మంచిని వివరిస్తూ, మళ్లీ వైఎస్సార్ ప్రభుత్వం వస్తే మరింత అభివృద్ధి, సంక్షేమం కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పెదవేగి ఎంపీపీ తాతా రమ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ మేక లక్ష్మణరావు, పెదవేగి మండల యువజన విభాగ అధ్యక్షుడు జగదీష్ , గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కొఠారు సోదరి ఎన్నికల ప్రచారం

దెందులూరు: దెందులూరు నియోజకవర్గంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి మరింత అభివృద్ధి చేస్తారని ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి సోదరి క్రొత్తపల్లి వెంకటలక్ష్మి అన్నారు. సోమవారం మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి నాని, మేధినరావుపాలెం పార్టీ అధ్యక్షుడు మేడికొండ వెంకటేశ్వరరావు (కొండయ్య), గ్రామ నాయకులు మనుబోలు రాజు, ఎంపీటీసీ అంగడాల వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ అంగడాల సీతారావమ్మ ఆధ్వర్యంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపైవేసి ఎమ్మెల్యే అభ్యర్థి అబ్బయ్య చౌదరిని, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్‌ను బలపర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మేడికొండ రాజా, జొన్నకూటి మంగారావు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



నిడమర్రులో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న పుప్పాల కన్నబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు



మేధినరావుపాలెంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కొఠారు సోదరి క్రొత్తపల్లి వెంకటలక్ష్మి, నాయకులు

పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థి విరాళం

పెదవేగి : చిన్నతనంలో చదువుకున్న పాఠశాల అభివృద్ధికి ఓ పూర్వ విద్యార్థి రూ.50 వేలు విరాళాన్ని సోమవారం అందించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అప్పనవీడు పెదపాడు మండలం ఏలూరు జిల్లా పాఠశాల పూర్వ విద్యార్థి కంచి వెంకటేశ్వరరావు ఇదే పాఠశాలలో 1997లో చదివి ఐఐటీ ఖరగ్‌పూర్‌లో పూర్తి చేసి సాఫ్ట్‌వేర్ ఉద్యోగంలో భాగంగా బెంగళూరులో స్థిరపడ్డారు. ఆయన పాఠశాలకు వాకింగ్ ట్రాక్ కోసం రూ. 50 వేలు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం తోట పుష్పావతి, మారుబోయిన కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు దాత వెంకటేశ్వరరావును అభినందించారు. పీఎంసీ కమిటీ చైర్మన్ చింతా రమాదేవి పాల్గొన్నారు.